News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :40 | ఖమ్మం | మంగళవారం,మార్చి 26, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# హెూలీ.. రంగేళీ

## పల్లెల నుంచి పట్నాల దాకా ధూమ్ ధామ్ సెలబ్రేషన్స్

సీకే న్యూస్ హైదరాబాద్ : దేశవ్యాప్తంగా హెూలీ పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాలదాకా ఎక్కడ చూసినా రంగులే కనిపిస్తున్నాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాళ్ల వరకు రంగులు పూసుకుంటూ.. ఏంతో ఆనందంగా పండుగను జరుపుకుంటున్నారు. కేవలం రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డాన్స్ లతో ఎంజాయ్ చేస్తున్నారు. చిన్నా, పెద్దా, పేద.. ధనిక తేడా లేకుండా అంతా కలిసి వేడుకలు చేసుకుంటున్నారు. హైదరాబాద్ లో హెూలీ సంబురాలు కలర్ ఫుల్ గా జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో బ్యాండ్ బాజాలు, డీజేలతో జనం హెూలీని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. రంగులు

వివరాలు 2లో..



# 17 ఎంపీ స్థానాల్లో గెలిపించండి



## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ నాశనం

## ప్రధాన మంత్రికి ఓటు అడిగే హక్కు లేదు: మంత్రి పొన్నం

సీకే న్యూస్ హైదరాబాద్ : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని, 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెసను గెలిపిస్తేనే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆయన మహారాష్ట్రలోని గాణ్‌గాపూర్‌లోని దత్తాత్రి ఆలయానికి ఆదివారం రాత్రి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వస్తూ జహీరాబాద్

వివరాలు 2లో..

## క్రాప్‌లోన్లు కట్టాలని నోటీసులు.. సాగునీరు అందట్లేదని ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



సీకే న్యూస్ హైదరాబాద్ : రైతులు క్రాప్‌లోన్లు కట్టనం దుకు బ్యాంకు అధికారులు రజాకార్లను తలపించేలా ప్రవర్తిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో ఎప్పుడూ రైతులకు ఇలాంటి పరిస్థితి లేదని రైతులే చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో సాగునీరు లేదు.. కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియదన్నారు. సాగు నీరు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతన్న కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు. రైతులంగా తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పారు.రాష్ట్రంలో పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే సీఎం రేవంత్‌రెడ్డికి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి చేరికలపై తప్ప రైతుల గురించి సీఎంకు ఆలోచన లేదని మండిపడ్డారు. రైతు కష్టాల్లో

వివరాలు 2లో..

# మనవడితో సీఎం రేవంత్ రెడ్డి హెూలీ వేడుకలు



- మనవడితో కలిసి హెూలీ వేడుకలు జరుపుకున్న సీఎం రేవంత్ రెడ్డి...
- దేశవ్యాప్తంగా హెూలీ పండుగ సంబరాలు
- సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో హెూలీ వేడుకలు

సీకే న్యూస్ హైదరాబాద్ : హెూలీ పండుగ కావడంతో దేశవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కాగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా, మనవడు రేయాన్స్ తో కలిసి హెూలీ వేడుకలను ఆస్వాదించారు. మనవడి చిరునవ్వులు చూస్తూ రేవంత్ రెడ్డి మురిసిపోయారు. మనవడితో రంగులు పూయించుకుంటూ, తాను మనవడికి రంగులు పూస్తూ ఉల్లాసంగా కనిపించారు. ఈ సంబరాల్లో రేవంత్ రెడ్డి అర్ధాంగి గీతారెడ్డి కూడా పాలుపంచుకున్నారు. సీఎం ఇంట జరిగిన హెూలీ సంబరాలకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

రేవంత్ రెడ్డి చిన్న కుమార్తె నైమిష గతేడాది పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. ఆ బిడ్డకు తల్లిదండ్రులు రేయాన్స్ అని నామకరణం చేయగా, రేవంత్ రెడ్డి తనకు ఇష్టమైన కాకతీయ రాజుల పరాక్రమాలకు ప్రతీకగా మనవడికి రుద్రదేవుడు అని పేరుపెట్టుకున్నారు.

# హున్సలో పిడిగుద్దులాట



సీకే న్యూస్ హైదరాబాద్ :నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని హున్స గ్రామంలో సోమవారం పిడిగుద్దులాట జరిగింది. ఈ ఆట సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వివరాలు 2లో..

## కేజ్రీవాల్‌పై ఖలిస్థానీ సంచలన ఆరోపణలు

## రూ.133 కోట్లు లంచం ఇచ్చాం




- 2014-22 మధ్య ఖలిస్థానీ గ్రూపుల నుంచి ఆప్ కు నిధులు అందాయన్న గురుపత్వంత్
- టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చారని వ్యాఖ్య
- 2014లో న్యూయార్క్ లో ఖలిస్థానీ అనుకూలవాదులు, కేజ్రీవాల్ భేటీ అయ్యారని వెల్లడి

వివరాలు 2లో..

## లోకేశ్ ను ఓడించడానికి రూ. 500 కోట్లు దాచారు

- మంగళగిరిలో ఒక్కో ఓటుకు రూ. 30 వేలైనా పంచేందుకు సిద్ధమయ్యారన్న వెంకన్న
- సాక్షి వాహనాల్లో రాష్ట్రమంతటా డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపణ
- డీజీపీని తప్పించాలని ఈసీకి లేఖ రాస్తామన్న వెంకన్న



వివరాలు 2లో..

## తన పార్టీని బీజేపీలో విలీనం చేసిన గాలి జనార్దన్ రెడ్డి

- కల్యాణ రాజ్య ప్రగతి పక్ష పార్టీని బీజేపీలో విలీనం చేసిన గాలి జనార్దన్ రెడ్డి
- యడియూరప్ప సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్న గాలి
- మోదీని మళ్లీ పీఎం చేసేందుకు ఒక కార్యకర్తగా పని చేస్తానన్న గాలి



వివరాలు 2లో..

## ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా బాబూ మోహన్



- బాబూ మోహన్ ను తెలంగాణ అధ్యక్షుడిగా నియమించిన కేఏ పాల్
- చాలా మంది పార్టీలో చేరేందుకు వస్తున్నారన్న పాల్
- వరంగల్ నుంచి లోక్ సభకు పోటీ చేస్తున్న బాబూ మోహన్

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రజాశాంతి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ మంత్రి, సినీ నటుడు బాబూ మోహన్ ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు. ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ... ప్రజల కోరిక మేరకు తెలంగాణలోని మొత్తం 17 స్థానాల్లో అభ్యర్థులను నిలబెడుతున్నామని చెప్పారు. ప్రజాశాంతి పార్టీ తరపున తొలి అభ్యర్థిగా వరంగల్ స్థానానికి బాబూ మోహన్ ను ఇప్పటికే ప్రకటించామని తెలిపారు. ప్రజాశాంతి పార్టీలో బాబూ మోహన్ చేరిన తర్వాత అనేక మంది పార్టీలో చేరేందుకు వస్తున్నారని చెప్పారు. తెలంగాణలో బీజేపీకి ఓటు బ్యాంకు లేదని... అందుకే కాంగ్రెస్ లో నలుగురు ఏక్ నాథ్ షిండేలను తయారు చేసిందని కేఏ పాల్ ఎద్దేవా చేశారు. వీరిలో రేవంత్ రెడ్డి,

# హెూలీ.. రంగేళీ

- మొదటి పేజి తరువాయి
చల్లుకుంటూ డ్యాన్సలు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. జనాలతో దుకాణాలు, మార్కెట్లు సందడిగా మారాయి. మరోవైపు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో హెూలీ పండుగ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. అన్ని రంగులకు ప్రతీక అయిన హెూలీ రంగులలాగా.. జీవితాలలో కూడా సుఖ సంతోషాలతో ప్రజలందరూ గడపాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి యూనివర్సిటీలో అన్ని మౌలిక వసతులు కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

అటు మాజీ మంత్రి మల్లారెడ్డి బోయిన్ పల్లి లోని తన నివాసంలో హెూలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడిపారు. ప్రజలంతా సుఖశాంతులతో హెూలీ వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు. రసాయనిక రంగులు కాకుండా కృత్రిమ రంగులతో హెూలీ సంబరాలు జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల జిల్లాలో హెూలీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కరీంనగర్ పట్టణంలో మోటారు సైకిల్ పై తిరుగుతూ.. ఎంపీ బండి సంజయ్ హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు.హిందువులందరికీ హెూలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు బండి సంజయ్. హిందూ ధర్మంలో ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందన్నారు. రంగు రంగులతో జరుపుకునే ఈ హెూలీ పండుగ పిల్లలు, పెద్దలుసహా ప్రతి ఒక్కరి జీవితం సుఖ సంతోషాలతో రంగుల మయం కావాలని, కొత్త ఆనందాలు తీసుకురావాలని ఆకాంక్షించారు బండి సంజయ్..

# హున్సలో పిడిగుద్దులాట

- మొదటి పేజి తరువాయి
ఏటా హెూలీ పండగ రోజు పిడిగుద్దులాట నిర్వహించడం హున్సలో ఆనవాయితీ. సోమవారం ఉదయం హెూలీ పండగ, సాయంత్రం కుస్తీ పోటీలను నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన తాడును రెండు వైపులా పట్టుకుని గ్రామస్థులు పిడిగుద్దులాట ఆడారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని లోక్యా తండాలో రెండోరోజు సోమవారం హెూలీ వేడుకలు సంప్రదాయబద్ధంగా కొనసాగాయి. తెల్లవారుజామున 4 గంటలకు కాముని దహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచికర్రలు తీసుకువచ్చి శివారులో పేర్చి కామదహనం నిర్వహించారు. యువకులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు మంటల చుట్టూ తిరిగి పాటలతో కేరింతలు కొట్టారు. హెూలీని పురస్కరించుకుని డూండ్ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గత హెూలీ తెల్లవారి నుంచి ఈ హెూలీ వరకు ఏడాదిలో తండాలో మగబిడ్డ పుట్టిన ఇళ్లలో ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. డూండ్ వేడుకలు నిర్వహించే బిడ్డలకు ఎర్రని గుడ్డ కట్టారు. గిరిజన సంప్రదాయ పాటలు పాడి నృత్యం చేశారు. అనంతరం బిడ్డలకు నామకరణం చేశారు.

# కేజ్రీవాల్‌పై ఖలిస్థానీ సంచలన ఆరోపణలు

# రూ.133 కోట్లు లంచం ఇచ్చాం

ఆప్ అధినేత ఇప్పటికే లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. తాజాగా ఖలిస్థాన్ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నున్ సోషల్ మీడియాతో కేజ్రీవాల్ పై సంచలన ఆరోపణలు చేశాడు. సిక్ ఫర్ జస్టిస్ సంస్థ చీఫ్‌గా కెనడా నుంచి ఖలిస్థాన్ వేర్పాటువాదాన్ని ప్రేరేపిస్తున్నాడు. ఖలిస్థానీ వేర్పాటువాదుల నుంచి కూడా డబ్బులు తీసుకున్నాడని గురుపత్వంత్ సింగ్ పన్నున్ సోషల్ మీడియా పోస్ట్ చేసిన ఓ వీడియోలో అన్నారు. 2014 నుంచి 2022 మధ్య కాలంలో ఖలిస్థానీ గ్రూప్‌ల నుంచి ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.133 కోట్ల నిధులు ముట్టాయని తెలిపాడు. తమకు ఆర్థిక సాయం అందిస్తే టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ భుల్లార్ ని విడుదల చేస్తామని డీల్

కుదుర్చుకున్నట్లు సంచలన విషయం చెప్పాడు. 1993 ఢిల్లీ బాంబు పేలుడు కేసులో భుల్లార్ ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. ఈ ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా.. 31 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ టెర్రరిస్ట్‌ని విడిచిపెడతామని కేజ్రీవాల్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు పన్నున్ ఆరోపించాడు. 2014లో అరవింద్ కేజ్రీవాల్, ఖలిస్థాన్ మద్దతుదారులు కొందరు న్యూయార్క్‌లోని రిచ్‌మండ్ హాల్‌లో గురుద్వారలో భేటీ అయ్యారని, అక్కడే ఆర్థిక సాయం అడిగాడని గురుపత్వంత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలో ఈ సంచలన విషయాలు చెప్పాడు. కేజ్రీవాల్ అరెస్ట్ అయిన ఈ సమయంలో వీడియో విడుదల చేసి సంచలనం సృష్టించాడు. కేజ్రీవాల్‌పై పన్నున్ ఇలా ఆరోపణలు చేయడం ఇదే తొలిసారి కాదు. ఖలిస్థాన్ గ్రూప్‌ల నుంచి ఆప్‌కి పెద్ద ఎత్తున నిధులు అందుతున్నాయని గతంలోనూ చెప్పాడు. కేజ్రీవాల్‌పైనే కాదు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌పైనా ఇవే ఆరోపణలు చేశాడు. కెనడా, అమెరికాకి చెందిన ఖలిస్థాన్ గ్రూప్‌ల నుంచి వీళ్లకి పెద్ద ఎత్తు నిధులు అందినట్టు చెప్పాడు. పంజాబ్‌లో కొంత మంది ఖలిస్థాన్ వేర్పాటువాదుల్ని అరెస్ట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. వాళ్లని విడుదల చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని గురుపత్వంత్ ఆప్ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అంటే ప్రధాని మోదీకి భయం

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ఘాటుగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేజ్రీవాల్ అంటే భయం అని అన్నారు. అందుకే ఆయనను అరెస్ట్ చేయించారని సంజయ్ రౌత్ మండిపడ్డారు. అయితే, అరెస్ట్ తర్వాత కేజ్రీవాల్ మరింత ప్రమాదకరంగా మారారన్నారు. అలాగే కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా వచ్చే ఆదివారం (మార్చి 31) ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి, ఆప్ బ్లాక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈ ర్యాలీలో ఇతర నేతలతో కలిసి తాను కూడా పాల్గొంటానని సంజయ్ రౌత్ వెల్లడించారు. రౌత్ ఇంకా మాట్లాడుతూ.. "అరవింద్ కేజ్రీవాల్ ఇప్పుడే జైలు నుంచి పనిచేయడం మొదలు పెట్టారు. ప్రజలు కూడా ఆయన మాట వినడంతో పాటు మద్దతుగా నిలుస్తారు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా జైలుకు వెళ్లిన నాయకులు మరింత బలంగా బయటకు వచ్చారు" అని చెప్పుకొచ్చారు. ఇదిలాఉంటే.. రాజకీయ నాయకులను భయపెట్టేందుకు, ప్రతిపక్షాలను నిర్మూలించేందుకు ప్రధాని దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటున్నారని ఇప్పటికే పలువురు విమర్శించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా మార్చి 31న అన్ని భారత మిత్రపక్షాల నేతలు ఏకతాటిపైకి వచ్చి ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.

## చర్చలకు రావాలంటూ ఉత్తర కొరియా అధినేత కిమ్ ను ఆహ్వానించిన జపాన్

అణ్వస్త్ర శక్తిగా ఎదిగి, అగ్రరాజ్యాలను తన జోలికి రాకుండా నియంత్రించాలని భావిస్తున్న ఉత్తర కొరియా దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్ కు జపాన్ నుంచి చర్చల ప్రతిపాదన వచ్చింది. ఈ విషయాన్ని కిమ్ సోదరి యో జోంగ్ వెల్లడించారు. చర్చలకు రావాలంటూ తన సోదరుడ్ని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ఆహ్వానించారని ఆమె తెలిపారు. అయితే, జపాన్ ప్రభుత్వ విధానాలు మారితేనే ఈ చర్చలు సాకారం అవుతాయని స్పష్టం చేశారు. జపాన్ తన వైఖరి మార్చుకోనంత వరకు ఎలాంటి సమావేశాలకు అవకాశం లేదని అన్నారు. ఉత్తర కొరియా, జపాన్ మధ్య సరికొత్త అధ్యాయం ప్రారంభం కావాలంటే... జపాన్ తీసుకునే రాజకీయ నిర్ణయమే కీలకమని యో జోంగ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో సుస్థిరత నెలకొనాలని జపాన్ చిత్తశుద్ధితో కోరుకున్నప్పుడే ఇరుదేశాలం

మధ్య చర్చలు కార్యరూపం దాల్చుతాయని వివరించారు. 70, 80వ దశకాల్లో ఉత్తర కొరియా తన ఏజెంట్లతో జపాన్ వాసులను కిడ్నాప్ చేయించి, వారితో తమ సీక్రెట్ ఏజెంట్లకు జపాన్ భాష,

ఆచార వ్యవహారాల్లో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఉత్తర కొరియా అంగీకరించింది.

అయితే, తాజా సమావేశాలు, చర్చల ప్రతిపాదనలతో ఈ అపహరణల అంశాన్ని ముడివేయరాదని కిమ్ సోదరి యో జోంగ్ స్పష్టం చేశారు. జపాన్ ఇప్పటికీ అపహరణల అంశంపై గట్టి పట్టుదలతో ఉంటే ఇరుదేశాల మధ్య చర్చలకు అది ఆటంకంగా మారే అవకాశం ఉందని అన్నారు.

## హెూలీ మత్తెక్కిందా బేబీస్.. రన్నింగ్ బైక్‌పై రొమాంటిక్ సీన్స్.. రూ.33వేలు ఫైన్

దేశవ్యాప్తంగా రంగుల పండుగ హెూలీ ఆనందంగా జరుపుకున్నారు. యువత, పిల్లలు రంగులు చల్లుకుంటూ.. మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ హెూలీ పండగ వేళ కూడా కొందరికి రీల్స్ పిచ్చి పోలే.. భిన్నంగా హెూలీ సెలబ్రేట్ చేసుకొని సోషల్ మీడియాలో త్వరగా పాపులర్ అవుదామని.. పిచ్చి చేష్టలతో రోడ్డెక్కారు కొంతమంది యువత. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గ్రేటర్ నోయిడాలో ముగ్గురు వ్యక్తులు జరుపుకున్న హెూలీ వీడియో ఇంటర్నెట్ ను షేక్ చేస్తోంది. ఓ యువకుడు నడుపుతున్న స్కూటీపై ఇద్దరు అమ్మాయిలు ఎదురెదురుగా కూర్చొని రొమాంటిక్ సాంగ్ కు ఫోజులు ఇస్తూ రీల్ చేశారు. ఈ వీడీయోని సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా క్షణాల్లోనే వైరల్ గా మారిపోయింది.

రన్నింగ్?లో ఉన్న స్కూటీ మీద కూర్చొని ఇద్దరు అమ్మాయిలు మోహే రంగ్ లగాడే బాలీవుడ్ పాటకి డ్యాన్స్ చేస్తున్నారు. రొమాంటిక్ ఎక్స్?ప్రెషన్స్?తో అసభ్యంగా ప్రవర్తిస్తూ వీడియో షూట్ చేశారు. ఈ వీడియోలో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఆ వీడియో చూసిన వారు అమ్మాయిల ప్రవర్తన అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారి పట్ల పోలీసులు సీరియస్ యాంక్షన్ తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తూ కామెంట్స్ చేశారు. ఈ వీడియోలు వైరల్ అయిన కాసేపటే పోలీసులు స్పందించి.. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారిపై రూ.33వేలు ఫైన్ విధించినట్లు నోయిడా ట్రాఫిక్ పోలీసులు ఎక్స్ వేదికగా తెలిపారు. మోటర్ వెహికల్ యాక్ట్ కింద రూ.33 వేల ఈఛలాన్ జారీ చేశారు. రీల్స్ పేరుతో రాష్ డ్రైవింగ్, నిబంధనలు పాటించకపోతే, పబ్లిక్ న్యూసెన్స్ చేసినా.. కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తున్నారు.



## పోలీసు నియామకాలపై నారా లోకేశ్ స్పష్టమైన హామీ

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలో కి రాగానే పోలీసుల నియామకాలు చేపడతామని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమవుతున్న లోకేశ్.. నేడు పైన్ ఉడ్ అపార్ట్‌మెంట్ ప్రజలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పోలీసు నియామకాలు చేపడతామని తెలిపారు. పోలీసు నియామకాలన్నీ పూర్తి పాదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో లోకేశ్‌తోపాటు గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలతో విస్తృతంగా మమేకమవుతూ, వివిధ వర్గాలతో భేటీ అవుతున్న లోకేశ్ నిన్న మంగళగిరి నియోజకవర్గంలో ఆటో కార్మికులు, ఏసీ మెకానిక్‌లతో భేటీ అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటోనగర్ స్థలాలను కబ్జా చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 5, 6ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్లపై పన్ను భారం తగ్గించడంతో పాటు వారి ఆదాయం పెరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఏసీ మెకానిక్‌లకు అవసరమైన నైపుణ్య శిక్షణ, పనిముట్లు అందజేస్తామని పేర్కొన్నారు.

## లోకేశ్ ను ఓడించడానికి రూ. 500 కోట్లు దాచారు

మంగళగిరిలో నారా లోకేశ్ ను ఓడించడానికి రూ. 500 కోట్లు దాచారని టీడీపీ నేత బుద్ధా వెంకన్న ఆరోపించారు. లోకేశ్ ను ఓడించడానికి ఒక్కో ఓటుకు రూ. 30 వేలైనా పంచేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. లోకేశ్ అంటే వైసీపీ ప్రభుత్వానికి భయమని... అందుకే ఆయన వాహనాన్ని అడుగడుగునా తనిఖీ చేస్తున్నారని దుయ్యబట్టారు. పోలీస్ ఎస్కార్ట్ తో సాక్షి వాహనాల్లో రాష్ట్రమంతటా డబ్బును పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ప్రజల నుంచి దోచుకున్న డబ్బును ఇప్పుడు జగన్ పంచుతున్నారని అన్నారు. వైసీపీ వాళ్లు ఇచ్చిన డబ్బును తీసుకుని ఓటు మాత్రం టీడీపీకి వేయాలని కోరారు. ఎన్నికల కోడ్ వచ్చినా పోలీసు శాఖ భయం లేకుండా వైసీపీకి సపోర్ట్ చేస్తోందని బుద్ధా మండిపడ్డారు. డీజీపీని తప్పించాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాస్తామని చెప్పారు. ఒంటిమిట్ట సుబ్బారావు కుటుంబానికి జరిగిన అన్యాయం వెనకున్న వారిపై 24 గంటల్లో పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## క్రాప్‌లోన్లు కట్టాలని నోటీసులు.. సాగునీరు అందట్లేదని ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

- మొదటి పేజి తరువాయి
ఉంటే బ్యాంకుల వాళ్లు అప్పుల గురించి నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. అప్పులు కట్టాలని బ్యాంకుల వాళ్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. బకాయిలు కట్టకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బ్యాంకు అధికారులు బెదిరిస్తున్నారని తెలిపారు. రుణమాఫీపైనే మొదటి సంతకం చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని ఆయన గుర్తు చేశారు. వంద రోజులైనా రేవంత్ రెడ్డి రుణమాఫీపై నిర్ణయం తీసుకోలేదన్నారు. రైతులకు ఇచ్చిన నాలుగు హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడాఅమలు చేయలేదన్నారు.

## ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా బాబూ మోహన్

- మొదటి పేజి తరువాయి
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారని... మరో నేత కూడా షిండే అయ్యే అవకాశం ఉందని చెప్పారు. వందేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ మంచి నీళ్లు కూడా ఇవ్వలేదని... విద్యుత్ కోతలు కూడా మొదలయ్యాయని విమర్శించారు.

## తన పార్టీని బీజేపీలో విలీనం చేసిన గాలి జనార్దన్ రెడ్డి

లోక్ సభ ఎన్నికలకు ముందు కర్ణాటక రాజీకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి తన సొంత గూడు బీజేపీలోకి చేరారు. తన పార్టీ కల్యాణ రాజ్య ప్రగతి పక్ష (కేఆర్పీపీ)ని బీజేపీలో విలీనం చేశారు. మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప సమక్షంలో తన పార్టీని బీజేపీలో కలిపారు. ఆయనతో పాటు ఆయన భార్య కూడా బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గాలి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... తన పార్టీని బీజేపీలో విలీనం చేశానని, బీజేపీలో చేరానని తెలిపారు. నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేసేందుకు ఒక బీజేపీ కార్యకర్తగా తాను పని చేస్తానని చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండానే తాను బీజేపీలో చేరానని, తనకు ఎలాంటి పదవులు అవసరం లేదని అన్నారు.

యడియూరప్ప మాట్లాడుతూ... గాలి జనార్దన్ రెడ్డి, ఆయన భార్య బీజేపీలో చేరారని... ఆయన ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. గాలి చేరిక బీజేపీని మరింత బలపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మొత్తం 28 లోక్ సభ స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## 17 ఎంపీ స్థానాల్లో గెలిపించండి

- మొదటి పేజి తరువాయి
పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ విభజనను వ్యతిరేకించారని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయలేదని ఆరోపించారు. అలాంటి వారికి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థికి నియోజకవర్గ హద్దులు తెలియవని, ఇక్కడి సమస్యలపై అవగాహన లేదని పొన్నం విమర్శించారు. ఇక్కడి ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సురేషకుమార్ షెట్కార్ కాంగ్రెస్ నుంచి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఆయన్ను ఆశీర్వదించాలని పొన్నం కోరారు.

# వెంకటగిరి చారిటబుల్ ట్రస్ట్ తరపున5,000 ఆర్థికసహాయం




**25 మార్చి సీకే న్యూస్ స్టేట్ బ్యూరో (రమణయ్య )**
సోమవారం కోట ఆర్టీసీ సెంటర్ ఆటో స్టాండ్ లో ఆటో నడుపుకు%శీ%టున్న నిరుపేద ఆటో డ్రైవర్ యస్థాని భార్య అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలుసుకొని వేంకటగిరి సాహెబ్ చారిటబుల్ ట్రస్టు తరఫున ఆమె చికిత్స నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం కోట ఎంపిటిసి, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ మైనారిటీ సెల్ కార్యదర్శి, షేక్ మోబీన్ బాషా.అందజేశారు చారిటబుల్ ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు అయన తెలిపారు ఈ కార్యక్రమం లో ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు మరియు ముస్లిం సోదరులు షరీఫ్ సాహెబ్, ఇలియాజ్ బాషా, అబ్దుల్లా, అమీర్ బాషా, ఆన్సర్ బాషా పాల్గొన్నారు

# హెూలీ పండగ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** స్థానిక శ్రీ మెట్టఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో సోమవారం పట్టణ మార్వాడి ల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, డాక్టర్ మట్ట విజయ్ కుమార్ దయానంద్ దంపతులు మార్వాడి సోదరులతో కలిసి హెూలీ పండగ సంబరాలు అంబరాన్ని అందే విధంగా హెూలీ రంగులతో హెూలీ డాన్స్ చేసి అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినరు.
సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ , సత్తుపల్లి కాంగ్రెస్ శ్రేణులు, మార్వాడి సోదరి సోదరులు పాల్గొన్నారు.

# బస్సు యాత్రకు మేము సిద్ధం... తిరుపతి సిద్ధం.

- నేదూరమల్లి రామ్ కుమార్ రెడ్డి
- సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్రకు వెంకటగిరి మేము సిద్ధం అని వైసీపీ వెంకటగిరి అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి అన్నారు
- సీఎం వైఎస్ జగన్ ప్రజాదరణ 2019 కి మించి పెరిగింది
- వెంకటగిరి లో చెడ్డి గ్యాంగ్ తరహాలో ఆనం గ్యాంగ్ ఆగడాలు
- అమాయకులైన వెంకటగిరి ప్రజలు నాయకులకు నగదు ఎర.. మోసపూరిత మాటలతో వంచన యత్నం
- తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సీకే న్యూస్ గూడూరు స్టేట్ బ్యూరో (రమణయ్య )**
ఎన్నికలకు వెంకటగిరి నియోజకవర్గం సిద్ధం.... సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రకు తిరుపతి జిల్లా సిద్ధం అని తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. స్థానిక ఆయన నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సీఎం వైఎస్ జగన్ కు ప్రజాదరణ పెరిగిందే కానీ ఈ సుమంత్ తగ్గలేదని దీనికి తార్కాను నియోజకవర్గంలోని 94 వేల ఇళ్లల్లో 78000 ఇళ్లకు పైగా తిరిగిన తనకు స్పష్టంగా అర్థమైందన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే 151 సీట్లు అందించిన ప్రజానీకం ఐదేళ్లు ముఖ్యమంత్రిగా అభివృద్ధి సంక్షేమాన్ని గడపగడపకు చేర్చిన సీఎం వైఎస్ జగన్ కు ఈ దఫా ఎన్నికల్లో అంతకుమించి సీట్లు ఇస్తారని నమ్మకం ఉందన్నారు. తిరుపతి జిల్లాలో త్వరలో జరగనున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రలో వెంకటగిరి నుండి అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు గేరు మార్చి సుడిగాలి పర్యటనలతో విస్తృ

# క్రైస్తవులకు ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్ లకు విడుదల చేసిన గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్న రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె స్వామి దాస్



రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఊరందూరు సురేంద్ర బాబు, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ ల ఆధ్వర్యంలో గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవ సమాజం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిబద్ధత, క్రైస్తవులకు ప్రత్యేకంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పోస్టర్ ను విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరు మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మరియు రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ లు పాల్గొని పోస్టర్లకు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, గతంలో క్రైస్తవ స్మశాన వాటికలు కానీ చర్చిలు కానీ కమ్యూనిటీ భవనాలకు కానీ విధులు మంజూరు చేసి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేశారని, అలాగే క్రైస్తవ మైనారిటీల కొరకు రుణాలు మంజూరు చేశారని, క్రైస్తవుడని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వాటన్నిటినీ రద్దుచేసి క్రైస్తవుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు యువ గళం పాదయాత్రకు సూళ్లూరుపేట నియోజకవర్గానికి విచ్చేసినప్పుడు క్రైస్తవులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయగా గూడూరు నియోజకవర్గం నుండి వందల సంఖ్యలో దైవ సేవకులు, క్రైస్తవ సోదరులు తరలి వెళ్లి క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఆయన స్పందించి మీ సమస్యలన్నిటినీ చంద్రబాబు తో చర్చించి మీకు ప్రత్యేకంగా మానిఫెస్టో విడుదల చేస్తానని హామీ ఇవ్వడం, ఆయన క్రైస్తవుల కొరకు ప్రత్యేకంగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలలో గూడూరు నియోజకవర్గం నుండి వారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు ఉండడం సంతోషదాయకమని, అందుకు నారా లోకేష్ బాబుకి చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. నేను మునిసిపల్ చైర్మన్ గా ఉన్నప్పటినుండి క్రైస్తవులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటున్నానని , చర్చి నిర్మాణాల విషయంలో కానీ క్రైస్తవుల మీటింగ్లు విషయంలో కానీ నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూనే ఉన్నానని, గూడూరు స్మశాన వాటికను కూడా ఎంపీ నిధులతో సగం ప్రహరీ గోడ నిర్మించామని, మరల అధికారంలోకి రాగానే పూర్తిగా ప్రహరీ గోడ నిర్మిస్తామని , ఎల్లప్పుడూ మీ వాడిగా మీ కుటుంబంలో ఒకడిగా మెలిగే నన్ను మీ ప్రార్థనలో జ్ఞాపకం చేసుకొని మీరందరూ కలిసికట్టుగా నన్ను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నానని అలాగే తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు కి పూర్తి మద్దతును తెలియజేసి అండగా నిలవాలని ఆయన ఈ సమావేశానికి విచ్చేసిన దైవ సేవకులను, క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడారు.
రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని గతంలో బిజెపితో పొత్తు ఉన్నప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ క్రైస్తవ సమాజం పట్ల పూర్తి నిబద్ధతతో వ్యవహరించిందని క్రైస్తవులకు పూర్తి అండదండలుగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని గుర్తు చేశారు. క్రైస్తవుల పై ఎలాంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు చేపట్టామని క్రైస్తవులు అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి వారి సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పాటు పడ్డారన్నారు.
ఈరోజు చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇస్తామని, పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనం కొనసాగిస్తామని , అర్హత కలిగిన పాస్టర్లను గుర్తింపు కార్డు అను సంధానం చేసి పేద పాస్టర్ లందరికీ గౌరవ వేతనం ఇస్తామని, మైనారిటీ కార్పొరేషన్ నుండి క్రైస్తవులను వేరుచేసి క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి ప్రత్యేక నిధులు కేటాయించి క్రైస్తవుల అభివృద్ధికి పాటు పడతామని, స్మశాన వాటిక లకు కమ్యూనిటీ భవనాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని, చర్చిల నిర్మాణానికి దామాషా పద్ధతిలో ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని, దైవ సేవ పట్ల ఆసక్తి కలిగి హైదరాబాదు చెన్నై తదితర ప్రాంతాల కెళ్ళి బైబిల్ కాలేజీలో చేరి పాస్టర్ ట్రైనింగ్ చేయాలని ఆసక్తి ఉన్నా కానీ చేయలేని ఆర్థిక స్తోమత లేని వారి కొరకు ఆంధ్ర రాష్ట్రంలో అవసరమైన దగ్గర థియోలాజికల్ బైబిల్ కాలేజీలు ఏర్పాటు చేసి దైవ సేవకు ఆసక్తి కలిగిన వారికి పాస్టర్ ట్రైనింగును ఉచితంగా అందజేస్తామని ప్రకటించారని, క్రైస్తవులకు ప్రత్యేకంగా ఇంత మంచి సూపర్ సిక్స్ పథకాలు తన మేనిఫెస్టోలో ప్రకటించినందుకు చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబు కి హృదయపూర్వక ప్రత్యేక వందనాలుతెలియజేస్తున్నామన్నారు.
ఇంకా పలువురు క్రైస్తవ నాయకులు క్రైస్తవుల సంక్షేమానికి అభివృద్ధికి ప్రత్యేకంగా మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించినందుకు తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబు కి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఊరందూరు సురేంద్రబాబు, తిరుపతి పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి బక్కా రత్న శేఖర్, గూడూరు పట్టణ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు వేల్పుల ప్రభుదాస్ గూడూరు మండల క్రిస్టియన్ సెల్ కార్యదర్శి డేవిడ్, గూడూరు నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి ధన్యాసి విజయకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి వంగపూరి నాగరాజు, దైవ సేవకులు జయరాజ్, రమేష్, ఈశ్వరయ్య, నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులు విక్రమ్ అశోక్ పల్లి కోటేశ్వరరావు , వేల్పుల రమేష్ కుమార్, పలువురు దైవ సేవకులు మరియు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్న తూప్రాన్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**చేగుంట .మార్చ్ 25. ( సీ కే న్యూస్)** ఈరోజు తూప్రాన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు హెూలీ సంబరాలు తూప్రాన్ రియల్ ఎస్టేట్ జయ హనుమాన్ కార్యాలయంలో జరుపుకోవడం జరిగింది.
హెూలీ పండుగ సందర్భంగా స్థానిక తూప్రాన్ డి.ఎస్.పి గారికి, సిఐ గారికి,మరియు ఎస్సై గారికి తుఫాన్ పట్టణ ప్రజలకు,తూప్రాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు...
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మరియు ఆర్ఎంపి పిఎంపి మహమ్మద్అప్సర్ ,పన్నీరు రాము, గడ్డం రవీందర్,ఆకుల కుమార్,మంజునాగరాజు గౌడ్, తాటి గోపి, తాటి విశ్వనాథ్, గడ్డం ప్రశాంత్, మహేష్ యాదవ్,గడ్డం శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు... తూప్రాన్ మున్సిపాలిటీ
"

# రంగులు పూసుకుని ఆనందంగా కేరింతలు కొడుతూ సంతోషంగా హెూలీ పండుగ జరుపుకోవాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.

**( సీ కే న్యూస్) మార్చ్ 26,** హెూలీ పండుగ అనేది గిరిజనులు మరియు మార్వాడీలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగ హెూలీ అని, చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు రంగులు పూసుకుని ఆనందంగా కేరింతలు కొడుతూ సంతోషంగా హెూలీ పండుగ జరుపు కుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.
సోమవారం నాడు హెూలీ పండుగ సందర్భంగా ఐటీడీఏ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన తన కుటుంబ సభ్యులతో మరియు ఐటిడిఏ సిబ్బందితో ఆనందంగా కేరింతలు కొడుతూ హెూలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చిన్న పిల్లలు అందరూ కూడా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ అనేది సంతోషంగా జరుపుకోవాలని, వాగులు, వంకలు, గోదావరి స్నానానికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మనలో ఉన్న చెడుని తొలగించుకోవాలని ఈ సంవత్సరం పాటుగా మనం చేసినటువంటి కార్యక్రమాలు అన్నీ కూడా మర్చిపోయి ఇకనుంచి మనకు మంచి జరగాలి అని కోరుకుంటూ అలాగే సమాజానికి కూడా మంచి జరగాలని ఉద్దేశంతో హెూలీ పండుగను ప్రతి సంవత్సరం జరుపు కుంటామని, ముఖ్యంగా మన దేశంలో ఉన్నటువంటి బంజారా, కోయ, ఆదివాసి గిరిజన తెగలు ఎక్కువగా చేసుకునే పండుగలలో హెూలీ పండుగ ఎంతో ముఖ్యమైనదని, మనతో పాటుగా మార్వాడి సోదరులు కూడా ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించు కుంటారని, భారత దేశంలో ముఖ్యంగా దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశంలో హెూలీ పండుగను దిగ్విజయంగా చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అధికారులు, ఆదివాసి గిరిజనుల కుటుంబాలు, ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మరి ఒకసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.
అనంతరం ఐటీడీఏ సిబ్బంది మరియు ఐటీడీఏ నివాస గృహాల లోని మహిళలు చిన్న పిల్లలతో కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకొని అందరికీ హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ సీ ఎం వో రమణయ్య, డి టి ఆర్ వై ఎఫ్ ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, మరియు ఐటీడీఏ లోని వివిధ విభాగాల సిబ్బంది మహిళా ఉద్యోగులు, బంజారా సేవాలాల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పోలంపల్లి లో.హెూలీ సంబరాల్లో చిన్నారులు



**చేగుంట.మార్చ్ 25 ( సీ కే న్యూస్ )** చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో ఆదివార రాత్రి ఆనాటి నుంచి సాంప్రదాయబద్ధంగా కమున్ని కాల్చడం సాంప్రదాయపద్ధంగా. చేస్తునారు మరుసటి రోజున హెూలీ పండుగ జరుపుకోవడం జరుగుతుంది చేగుంట మండలంలోని వివిధ గ్రామాల్లో హెూలీ సంబరాల్లో పెద్దలు చిన్నలు సంతోషంగా రంగోలి అంటే నే బంధాలకు .అను బంధాలకు తేడాలేకుండా హెూలీ జరుపుకుంటారు.

# కార్మికుడిని ఢీ కొట్టిన క్రేన్

- చిద్రమైన పొట్ట భాగం
- పరిస్థితి విషమం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 25**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మెయిన్ రోడ్డు పోస్ట్ ఆఫీస్ వద్ద నడుచుకుంటూ వెళుతున్న రిక్షా కార్మికుడు ను క్రేన్ ఢీ కొట్టడంతో అతని శరీర భాగాలు నుజ్జు నుజ్జు అయినట్లు స్థానికులు తెలిపారు. క్షత గాత్రుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.క్రేన్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# హెూలీ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**కొల్లాపూర్ పట్టణంలో పట్టణ ప్రజలు ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు హెూలీ పండుగ వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని కొల్లాపూర్ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రజలు మంత్రి జూపల్లి తో ఒకరికొకరు రంగులు పూసుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహపూర్వక భావంతో హెూలీ సంబరాలు చేసుకున్నారు హెూలీ పండుగ సందర్భంగా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని పండుగ జరుపుకోవాలని ఆయన కొల్లాపూర్ పట్టణ వాసులకు మరియు నియోజకవర్గ ప్రజలకు సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్ లు,మండల ఇతర ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రామయ్య పెళ్ళికొడుకుగా ముస్తాబు కాగా పల్లెలన్నీ తరలి వచ్చిన వేళ ......

- గోటి తళంబ్రాలతో భద్రాద్రికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ ......
- 2000 మందికి అన్నదానం చేసిన నృసింహ సేవా వాహిని..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),మార్చ్ 25,**ప్రతి నిత్యం ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో తరిస్తున్న నృసింహ సేవా వాహిని సోమవారం భద్రాద్రి రామయ్య కు గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం హెూలీ పార్వది నాన ప్రతి గడప రామయ్య కళ్యాణం కొరకు ఈ తలంబ్రాలను రామ నామం చెపుతూ గోటితో వలిచి తేవడం ఆనవాయితీ ఈ సంవత్సరం అనేక మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రికి రావడం జరిగినది. రామయ్య సేవలో మనవంతు సేవలు అందించాలని నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నడిచి వచ్చే భక్తులకొరకు అనేక ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చడమే కాకుండా సుమారు రెండువేల మందికి అన్న ప్రసాదాన్ని అందించి భక్తుల పాలిట పెన్నిధిగా నిలిచింది శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రాముడు నడయాడిన ఈ పుణ్య భూమిలో రామ కార్యం కొరకు వచ్చే భక్తులకు మా వంతు సేవలందించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి హెూలీ పర్వదినాన మజ్జిగ మంచినీరు, పానకం, అన్న ప్రసాదం అందిస్తూ వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కీర్తిశేషులు శ్రీ పాణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పాణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారంతో



**సీ కే న్యూస్ :**తిరుపతి జిల్లా గూడూరు లో 25.03.2024వ తేది సోమవారం ఉదయం 10:30 గంటలకు గూడూరు బాలాజీ నగర్ లోని ప్రగతి సేవసంస్థ ఆఫీస్ నందు నిరుపేదలైన 15 కుటుంబాలకు 18 రకాల పలసరుకులను పంపిణీ చేయడం జరిగింది.అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ఇలాంటి కార్యక్రమాలు నేను చేస్తున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు సెక్రెటరీ %+%.చంద్రశేఖర్,కార్యవర్గ సభ్యులు పి.డి.కరిముల్లా,గ్రానైట్ ప్రభాకర్,ఐ.టి.ఐ ప్రభాకర్,వాచ్ షాప్ రాము,కుమార్ నాయుడు,కోట వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి పెంచలయ్య,సంచి మునిప్రసాద్,నాగరాజు,కృష్ణా రెడ్డి, %జ౦=% న్యూస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాలనీలో హెూలీ సంబరాలు



**సీ కే న్యూస్ :**షాద్ నగర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీలో సోమవారం రోజు కాలనీ వాసులు ఘనంగా హెూలీ పండుగ జరుపుకోవడం జరిగింది

## భద్రాచలంలో శ్రీరాముని కళ్యాణ వేడుకలు ప్రారంభం.

- ఆలయంలో హెూలీ పౌర్ణమి సందర్భంగా డోలోత్సవం,

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చ్ 25,**వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో హెూలీ పౌర్ణమి సందర్భంగా డోలోత్సవం, వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించిన రోజు భద్రాద్రి రామయ్య ను పెళ్లి కుమారుడిని చేసినట్లు విశ్వసిస్తారు. అలాగే మిథిలా స్టేడియంలో రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు కలిపారు. ఈ



వేడుకకు అశేష భక్త జనం హాజరయ్యారు.

## హెూలీ సంబరాల రాంపూర్ లో



**చేగుంట.మార్చ్ 25 ( సీ కే న్యూస్ )**చేగుంట మండల్ రాంపూర్ లో గ్రామంలో ఆదివార రాత్రి ఆనాటి నుంచి సాంప్రదాయబద్ధంగా కమున్ని కాల్చడం సాంప్రదాయపద్ధంగా. చేస్తునారు మరుసటి రోజున హెూలీ పండుగ జరుపుకోవడం జరుగుతుంది చేగుంట మండలంలోని వివిధ గ్రామాల్లో హెూలీ సంబరాల్లో పెద్దలు చిన్నలు సంతోషంగా రంగోలి అంటే నే బంధాలకు .అను బంధాలకు తేడాలేకుండా హెూలీ జరుపుకుంటారు.

## కొత్తపేట్ గ్రామంలో హెూలీ సంబరాలు

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం: మార్చి 25 ( సి.కె న్యూస్)**షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో యువకులు ఉల్లాసంగా హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పల్నాటి దర్శన్ కమలికర్ నవీన్ కుమార్ పాలాది శ్రీనివాస్ కిషోర్ తట్టేపల్లి నరసింహ పోతుల మహేష్ పల్నాటి రాజు పసుల రాజశేఖర్ పాండు కృష్ణ శివ అధిక సంఖ్యలో యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు



## చేగుంట లో ఘనంగా హెూలీ సంబరాలు



**చేగుంట మార్చ్ 25 (సి.కే న్యూస్ ) చేగుంట మార్చి 25 (ప్రజా శంఖారావం )**

మెదక్ జిల్లా,చేగుంట మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు జరిగినాయి. చేగుంట లోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపినారు. రంగులు చల్లిన ఉపాధ్యాయుల, యువకులు. ఈ సందర్భంగా చేగుంట ఎస్ ఐ బల్ రాజ్ మాట్లాడుతూ దేశమంతా దీపావళి తర్వాత అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ హెూలీ అని, ఈ పండగ పురాణ కాలం నుంచి జరుపుకునే పండగని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా ఉపాధ్యాయులు ఆంజనేయులు, రమేష్,రామకృష్ణ, యువజన నాయకులు రాజు, రవి, కానిస్టేబుల్ లు రమేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డి,ని గెలిపించాలి

**గూడూరు టౌన్, 4వ వార్డ్ ఎన్నికల ప్రచారం**

**మార్చ్ 25 (సి.కే న్యూస్ )** ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని . ఎమ్మెల్యేగా మేరీగా మురళి ని గూడూరు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని. మేరీగ మురళి కుమారుడు రేవంత్ చక్రవర్తి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి ఘనస్వాగతం పలికారు.ముఖ్య అతిథులుగా టౌన్ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు 4వ వార్డు మాజీ కౌన్సిలర్ గిరి బాబు, విజయ్ భాస్కర్ రెడ్డి, కోట కృష్ణ, రాఘవ రెడ్డి, వినయ్, కృష్ణ, మైనారిటీ నాయకులు మగ్దూమ్ మొహిద్దీన్, అల్తాఫ్ యూత్ ప్రెసిడెంట్ వినోద్, బాబు,పూర్ణ, వినోద్,ప్రజలందరూ మీ ఇంటి బిడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళి ని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మీ మాజీ కౌన్సిలర్ గిరి బాబు చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నారు.




## కులమతలకు అతీతంగా గోపురాలకు ఆర్థిక సాయం అందిస్తున్న ముస్లిం నాయకులు మొహమ్మద్ రఫీ



**చేగుంట మార్చ్ 25 (సీ కే న్యూస్)** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపెటలో కొత్తగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి చేగుంట మండలనికి చేందిన మహమ్మద్ రఫీ తన వంతు సహాయంగా 51వెల రూపాయలు అర్థంక సహాయం అందిచడం జరిగింది అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్యారం కిష్టయ్య, పోతరాజు సిద్దిరాములు,సాయిబాబా, ప్రవీణ్, మహేష్, నాగరాజు,, బైండ్ల బాల్ రాజు తాల్క శేఖర్,ప్రసాద్,శరవైయ్యా,పోచయ్యా,తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ కు శుభాకాంక్షలు తెలిపిన బంజారా నాయకులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 26**

హెూలీ వేడుకలలో పాల్గొన్న భద్రాచలం బంజారా నాయకులు. బంజారాల సాంప్రదాయం అయినటు వంటి పండక్కు బంజారా అందరూ కలిసి భద్రాచలం ఐటిడిఏ పి ఓ కు శుభాకాంక్షలు తెలియజేసినారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో బంజారాల సాంప్రదాయ మైనటువంటి పండుగ కు బంజారా కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ వేడుకల లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ హెూలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్పాయని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందని అన్నారు.మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తమ ఆచార సాంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలం మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బంజారా సంఘ నాయకులు వి. కృష్ణ నాయక్, బి. కృష్ణ, బి. బన్సీలాల్ ,ఎల్. వెంకటేశ్వర్లు, అర్. భాష, బి. గోవిందు, బి. వెంకటేశ్వర్లు, మదర్ నాయక్, బి. బిచ్చ, బి తారాచంద్, జి. రాందాస్ నాయక్, బి. వీరన్న, బి .జుంకీలాల్, టి. మోహన్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహెూమం"



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు పౌర్ణమి రోజున నిర్వహించే "చండీహెూమం" సోమవారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించారు ముందుగా మేళతాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహెూమం, చివరస పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ హెూమంలో 23 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516/- రుసుము చెల్లించి చండీ హెూమంలో పాల్గొన్నారు. చండీ హెూమం అనంతరం అర్చకులు, వేదపండితులు చండీ హెూమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీ హెూమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి. సుదర్శన్ , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## బంజారాలతో హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 25:** బంజారాలతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తుర్కపల్లి మండలం గిరిజనులు బంజారాలతో కలిసి హెూలీ పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగులు పూసుకొని బంజారాలతో కలసి నృత్యాలు చేస్తూ గల్లీ గల్లీ తిరుగుతూ వారి బాగోగులు తెలుసుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,బంజారాలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనని అన్నారు. ఆలేరు నియోజకవర్గం లోని గిరిజన సోదరులందరూ తనకు భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని తెలిపారు. మీరందరూ ఓట్లు వేసి దీవిస్తే ఈరోజు మీ మధ్యలో హెూలీ పండుగ ఆడుకునే అదృష్టం నాకు కలిగిందని అన్నారు, తుర్కపల్లి మండలం నాగాయపల్లి గ్రామం వెనుకబడిందని దీనికోసం మా గ్రామాన్ని అభివృద్ధి చేయమని గ్రామ యువకులు కోరగా వారందరికీ గెలవగానే అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీలకుతీతంగా హెూలీ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు,నాగయపల్లి నుండి కర్కపట్ల రోడ్డు దగ్గరుండి వేయిస్తానని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం,500 కే గ్యాస్,ఉచిత విద్యుత్ పథకాలను మొదటగా అమలు పరచడం జరిగిందని తెలిపారు. ఇక మీదట తండాలు గ్రామాలు అన్ని అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

## భువనగిరి ఎంపీ టికెట్ బీసీకి ఇవ్వడం హర్షణీయం..

బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పరిదే సంతోష్



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 25:** భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థిగా బీసీ అయిన క్యామ మల్లేష్ ను ప్రకటించడం హర్షనీయమని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పరిదే సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని రాఘవపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. భువనగిరి ఎంపీగా క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించి పార్టీ అధినేత కేసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలన్నారు. మల్లేష్ గెలుపు కోసం అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి బీసీల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల సెక్రెటరీ జనరల్ కరికే మల్లేష్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కరికే మల్లేశం, మాజీ వార్డు సభ్యులు మద్దెల నరేష్, నాయకులు మామిడాల పరశురాములు,తుంగ మల్లేష్ , జవ్వాజి ప్రదీప్ తదితరులు ఉన్నారు

## యాదాద్రిలో సాంప్రదాయంగా హెూలీ సేవ వసంతోత్సవం






**సి కే న్యూస్ (సంపత్ )మార్చ్ 25:** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో సోమవారం పౌర్ణమి రోజు హెూలీ పండుగ సందర్భంగా సాంప్రదాయంగా విశేష కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లకు బత్తిస పేర్లతో ప్రత్యేకంగా అలంకరించారు. చందనం చల్లుకున్నారు. శ్రీ స్వామివారి కల్యాణ మండపం ముందు స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా వేంచేయించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లంతీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు శ్రీ స్వామివారి హెూలీ సేవతోత్సవం ప్రత్యేకతను ఆవశ్యకతను వివరించారు. శ్రీ స్వామివారికి మంగళహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు ఉద్యోగులు భక్తులు పాల్గొన్నారు.

# టీడీపీ - జనసేన - బిజెపి ఉమ్మడి కూటమి గెలుపే లక్ష్యం

# ఉమ్మడి కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డీ

**25మార్చి సీకే న్యూస్ గూడూరు స్టేట్ బ్యూరో( రమణయ్య )** రాష్ట్రములో ఉమ్మడి కూటమి గెలుపే లక్ష్యం గా పనిచేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డీ పిలుపునిచ్చారునెల్లూరు వేదాయాపలెం లోని సోమిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరద్యపుర్వకంగా కలిసిన జనసేన నాయకులుపొదలకూరు మండల అధ్యకులు అనిల్, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షులు సందీప్, ముత్తుకూరు మండల అధ్యక్షులు గణపతి, వెంకటాచలం మండల అధ్యక్షులు వెంకటేష్, మనుబోలు మండల అధ్యక్షులు ప్రసాద్, జనసేన నాయకులు బొడుబోయిన ప్రసాద్, మరియు జనసైనికులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డీ కి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేపల్లి నియోజికవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లిలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు మనస్ఫూర్తిగా కృషి చేస్తామన్న జనసేన నాయకులు.ప్రతి ఒక్క జనసేన కార్యకర్తకి ఎప్పటికీ అండగా నేనుంటాను చంద్రమోహన్ రెడ్డీ హామీ ఇచ్చినారు



# చేగుంట .గ్రామ ప్రజలకు హెూలీ శభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసి

**చేగుంట మార్చి 25 ( సీ కే న్యూస్ )** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని చేగుంట ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు పకృతి పండగ హెూలీ అని, హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాలు రంగులమయం కావాలి అని, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి నిర్వహించుకునే పండగ హెూలీ. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అన్ని పండగలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకుంటున్నాం. నిత్య జీవనంలో కష్టాలను కాసేపు మరిచి వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి కేరింతలతో ఆనందోత్సవాలు చిన్నపిల్లలకు హెూలీ రంగులు రంగుల నీటితోనే హెూలీ పండుగ జరుగును అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు.



## హెూలీ వేడుక లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్ట దయానంద్





**ఖమ్మం / తల్లాడ, మార్చి 25 , సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** సోమవారం తల్లాడ మండలం, మల్సూర్ తండా గ్రామం లో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా తండా ప్రజలను కలుసుకొని వారికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గ్రామం లో శ్రీ సీతారాముల వారి దేవాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం తండా మహిళతో కలిసి ఎమ్మెల్యే రాఘమయి హెూలీ డాన్స్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

# కోటి గోటి తలంబ్రాల సమర్పణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,** తిరుమల తిరుపతి సేవా కుటుంబం ఆధ్వర్యంలో భద్రాద్రి రామయ్యకు సేవా కుటుంబ సభ్యులు కోటి గోటి తలంబ్రాలను సమర్పించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకు కూడా వడ్లను పంపించి శ్రీరామ నామ జపంతో వడ్లను వలసి గోటి కోటి తలంబ్రాలను తయారు చేసి సోమవారం భద్రాద్రి రామయ్యకు సమర్పించారు.

గత 6 సంవత్సరాలుగా తిరుమల తిరుపతి సేవా కుటుంబం ఆధ్వర్యంలో భద్రాద్రి సీతారాముల కల్యాణానికి కోటి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్నామని సేవా కుటుంబ నిర్వాహకులు తెలిపారు.

గత ఏడాది సేవా కుటుంభం ఆధ్వర్యంలో భద్రాద్రి రామయ్య సన్నిధికి తలంబ్రాల ప్యాకింగ్ మిషన్ను కానుకగా అందించిన సేవా కుటుంబం నిర్వాహకులు ఈ యాడాది స్వామి వారి సన్నిధిలో జరిగే అన్నదానానికి 108 (25 కే జి) బస్తాల బియ్యాన్ని కానుకగా అందించారు. భక్తి శ్రద్ధలతో సీతమ్మవారికి సారే సమర్పించి, అనంతరం కోటిగోటి తలంబ్రాలను సమర్పించారు.

## వెంకటరెడ్డి పేట జాతరలో విషాదం.

- ముగ్గురు వ్యక్తులపై కత్తులతో దాడి ఒకరు మృతి.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి,మార్చ్ 25,** అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం వెంకటరెడ్డి పేట, జాతరలో విషాదం ముగ్గురు వ్యక్తులపై కత్తులతో దాడి ఒకరు మృతి వివరాలు తెలియాల్సి ఉంది మృతుడి పేరు సాయికుమార్, వయసు 15 సంవత్సరాలు అని సమాచారం. దాడి చేసింది భద్రాచలం వాసుగా పేర్కొంటున్న బాధితులు.

వాటర్ బాటిల్ కోసం వివాదం.

తీవ్ర స్థాయికి చేరడంతో, కత్తితో దాడి...

తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా కందుల తానేష్ గౌడ్ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అధిష్టానం ఆయన సేవలను గుర్తించి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియామక పత్రం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

## గుజ్జ హరిజనవాడలో ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్న యువకులు



**సికె న్యూస్ నారాయణపురం మండల ప్రతినిధి ( శ్రీనివాస్ )మార్చి25:** నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలోని హరిజన వాడలో హెూలీ పండుగ సందర్భంగా యువకులు రంగులు పూసుకుంటూ అంగరంగ వైభవంగా హెూలీ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర శ్రీశైలం, బొల్లం జగదీష్, ఎర్ర భిక్షం, వస్కుల శ్రీకాంత్, వస్కుల పరమేశ్, వస్కుల నాగరాజు, ఎర్ర అరుణ్, వస్కుల వంశీ, వస్కుల నాదేష్, వస్కుల స్వామి, ఎర్ర బాబు , వస్కుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు కు గూడూరులో ఘన స్వాగతం



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్:** తిరుపతి జిల్లా గూడూరు వైసిపి ఎమ్మెల్యే వరప్రసాదరావు ఇటీవల బిజెపి పార్టీలో చేరి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి నారు వెలగపల్లి వరప్రసాదరావు నేడు గూడూరు కు వచ్చిన సందర్భంగా వెలగపల్లి అభిమానులు భారీ ఎత్తున చిల్లకూరు బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గూడూరు నియోజకవర్గానికి అనేక అభివృద్ధి పనులు చేశానని అన్నారు. నా పైన నమ్మకంతో నన్ను బిజెపి పార్టీలోకి చేర్చుకొని నాకు తిరుపతి ఎంపీ సీటు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని బిజెపి పార్టీ నా పైన నమ్మకంతో నన్ను అభ్యర్థిగా నిలబెట్టిన క్రమంలో నేను తిరుపతి పార్లమెంటరీ పరిధిలోని అన్ని నియోజకవర్గాల గెలుపునకు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అలాగే నేడు నేను గూడూరు కి వస్తున్న సందర్భంగా నా అభిమానులు నాకు సాదర స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో దుగ్గన వినీష్ యాదవ్ మరియు ఇతర అనుచరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు.







**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి రవికుమార్** :మార్కాపురం పట్టణంలోని 12,15, 31 వార్డులలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతీ ఒక్కరినీ కలిసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మార్కాపురంలో వైసీపీని గెలిపించాలని కోరారూ. జగన్ మోహన్ రెడ్డి పేదలకు చేసిన మంచే వారిని మరోసారి గెలిపిస్తుంది. సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ ను దేశానికే ఆదర్శంగా నిలిపిన జగన్ ని మళ్ళీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు

## మండలంలో అభివృద్ధి జరగాలంటే సిపిఎం పార్టీ తోనే సాధ్యం





**వి ఆర్ పురం సీకే న్యూస్ ప్రతినిధి :** మండలంలో అభివృద్ధి జరగాలంటే సిపిఎం తోనే సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. మండలంలోని రేఖపల్లి గ్రామంలో సిపిఎం కార్యాలయంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశాలు పులి. సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ 4మండలల్లో పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలనే ఆలోచన వైసీపీ, టీడీపీ లకు లేవన్నారు. ఆ పార్టీ లు నిర్వాసితుల పక్షాన పని చేయవని, నిర్వాసితుల సమస్యల కోసం మొదటి నుండి పోరాడుతుంది సిపిఎం అని అన్నారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలంటే సిపిఎం ప్రజా ప్రతినిధి అసెంబ్లీ లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు మాట్లాడుతూ వైసీపీ, టీడీపీ నాయకులు డబ్బు తో గెలిచారు డబ్బు కోసం పని చేస్తారు తప్ప ప్రజల కోసం పని చేయరన్నారు. రంపచోడవరం 7 మండలాల్లో జరగని అభివృద్ధి ముంపు మండలాల్లో జరిగిందన్నారు. చింతూరు లో ఉన్న ఆశ్రమ పాఠశాల లు రంపచోడవరం డివిజన్ లో లేవు. రంపచోడవరం, భద్రాచలం ల లో బస్ స్టాండ్ లు, ఆసుపత్రులు, విద్యాలయాలు ఒక సారి పోల్చి చూడండన్నారు. రంపచోడవరం, భద్రాచలం నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల పని తీరును చూస్తే ఆ కృషి ఇక్కడ సిపిఎం ఎమ్మెల్యేలు , కుంజా బొజ్జి, సున్నం రాజయ్య ల తోనే సాధ్యం అయిందన్నారు. గత పదేళ్లలో ఈ నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి శున్యం. మళ్ళీ సిపిఎం ప్రజా ప్రతినిధి రంపచోడవరం నియోజకవర్గం లో గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. వి ఆర్ పురం మండలంలో లో ఉన్న పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్ లు, మంచి నీటి పథకాలు, ఎత్తి పోతల పథకాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు మండలంలో లో జరగలేదు. రంపచోడవరం 7మండలాల్లో వైసీపీ, టీడీపీ ప్రజా ప్రతినిధులను చూసి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కావున ప్రజలంతా అలోచించి మళ్ళీ సిపిఎం కి అవకాశం ఇవ్వాలని కోరారు. సిపిఎం జిల్లా సభ్యులు పూనం. సత్యనారాయణ మాట్లాడుతూ సిపిఎం ప్రజా ప్రతినిధులు మాత్రమే సమస్యల పరిస్కారం కోసం పోరాడుతుందని అన్నారు, జి ఓ 3 రద్దు కు వ్యతిరేకం గా, బోయ వాల్మీకి లను ఎస్టి జాబితా లో చేర్చుతమంటే దానికి వ్యతిరేకం గా పోరాడింది సిపిఎం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు ఎంపీపీ కారం. లక్ష్మి . కొంచెం నాగిరెడ్డి వడ్లది రమేష్. తోడం రాజు. ఖాదర్. కొండారెడ్డి. లక్ష్మణరావు ఎటపాక మండల నాయకులు మిరప అజయ్ కాంతారావు. తాతబాబు. వాళ్ల. కృష్ణారెడ్డి సోడి. మల్లయ్య. కటకాల సరోజిని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అత్యంత ప్రజాదరణ జనసేన పార్టీకి




**సీతానగరం సీకే న్యూస్ ప్రతినిధి** సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం గ్రామంలో ఎన్నికల్లో భాగంగా ఇంటింటికి జనసేన మహాపాదయాత్ర తోట పవన్ కుమార్ ప్రత్యూష ల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా తోట పవన్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో అన్నిచోట్ల ఎక్కడికి వెళ్లినా జనసేన పార్టీకి అత్యంత ప్రజాదరణ పలికేరని గ్రామంలో ఉన్న అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణను గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించడం ద్వారా ఇక్కడున్న ప్రతి సమస్యకి పరిష్కారం లభిస్తుందని మెరుగైన సుపరిపాలన ప్రజలకు అందుతుందని అన్నారు అన్ని గ్రామాల్లోని తెలుగుదేశం బిజెపి నాయకులు జనసేన పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నారని వైసీపీ ప్రభుత్వం ఈ గ్రామంలో కానీసం పారిశుద్ధం సమస్యలు కాని అర్హులైన వారికి పెన్షన్లు కాని ఇవ్వలేదని పలువురు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు బలరామకృష్ణను ఎన్నుకోవడం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వలవల రాజా, కాండ్రు శ్రీనివాసరావు, బిక్కిన సతీష్, చిట్టూరి రంగారావు, మద్దాల ఏసు పాదం, మట్ట వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ కారు చర్ల విజయశంకర్, సాంబేలుపు బాలయోగి, జన సైనికులు వీర మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అన్నదానం మహా దానం



**సిఐ గజ్జె చరమందా రాజు**

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 25**

హుజూర్ నగర్ మండలం రాయిని గూడెం గ్రామంలో అయ్యప్ప స్వామి మందిరము దగ్గర అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప కమిటీ మరియు గ్రామ పెద్దల సహాయ సహకారాలతో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ సిఐ గజ్జె చరమందరాజు ఎస్సై సైదులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని ఇలాంటి కార్యక్రమం చేయడం వల్ల అందరూ ఒకె దగ్గర కలసి భోజనం చేయడం వల్ల అందరూ ఇక్యమత్యంతో కలిసి సోదర భావం కలుగుతుందని కుల వివక్ష కూడా లేకుండా గ్రామంలో ప్రశాంత వాతావరణం అనుకూలంగా ఉంటుందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని కోరారు .ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప భక్తు బృందం పాల్గొన్నారు.

## ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు



**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)** ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపియస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలసి రోడ్డు ప్రమాదాలను నివారించే ప్రయత్నంలో, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పోలీసులు జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై తెల్లవారుజామున 1 గంటల నుండి తెల్లవారుజామున 4:30 గంటల వరకు 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హైవేలపై వాహనాలను నిలిపివేసి డ్రైవర్లను ముఖం కడుక్కోవాలని మరియు కొంచెం టీ తాగమని పోలీసులు కోరారు.డ్రైవింగ్ చేసే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.

## ఒంగోలు ఎంపీ గా నా తండ్రి పోటీచేస్తారు మాగుంట రాఘవరెడ్డి



**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)**తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఎంపిక చేసిన టిడిపి అధిష్టానం. మొదట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని అభ్యర్థిగా అనుకున్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల మాగుంట శ్రీనివాసులురెడ్డినే యంపీ అభ్యర్థిగా ఖరారు చేసిన టిడిపి అధిష్టానం

## జక్కంపూడి ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



**ఖమ్మం / తల్లాడ మార్చి 25, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి క్రిష్ణమూర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం తల్లాడ మండల పర్యటనలో భాగంగా విచ్చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## రామయ్య పెళ్ళికొడుకాయనే....

**వి. ఆర్. పురం. సీకే న్యూస్ ప్రతినిధి :**అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారు డోల పౌర్ణమి హెూలీ సందర్భంగా స్వామివారిని మంగళ వాయిద్యాలు నడుమ ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు భక్తజన సందోహం మధ్య రామయ్యను పెళ్ళికొడుకుని చేసే కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ పెద్దలు భక్తజనులు పాల్గొన్నారు.

# చైతు హీరోయిన్ పై సామ్ స్టన్నింగ్ రియాక్షన్





సాయి పల్లవి.. ఈ లేడీ సూపర్ స్టార్ ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉంది. డ్యాన్సర్ గా కెరీర్ స్టార్ట్ చేసి హీరోయిన్ గా మారింది ఈ నేచురల్ బ్యూటీ. తన డ్యాన్స్, అందం, అభినయంతో అందరి మనసులను దోచుకుంది. దక్షిణాదిలో కోట్లాది మంది సినీ ప్రియుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. గ్లామరస్ రోల్ అయినా పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలోనైనా ఈజీగా లీనమైపోతోంది. ఇటీవల సాయి పల్లవి చెల్లెలు పూజా కన్నన్ ఎంగేజ్మెంట్ గ్రాండ్ గా జరిగిన విషయం తెలిసిందే. తన చెల్లి నిశ్చితార్థ వేడుకలో వేసిన సాయి పల్లవి డ్యాన్స్ కు అంతా ఫిదా అయిపోయారు. ఆ వీడియో ఇప్పటికీ కూడా ట్రెండింగ్ లో ఉంది. సాయి పల్లవి తీన్మార్ స్టెప్పులకు ఫ్యాన్స్ తో పాటు నెటిజన్లు మస్తు ఖుషీ అయ్యారు. తాజాగా సాయి పల్లవి డ్యాన్స్ కు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఫిదా అయింది! లేడీ సూపర్ స్టార్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ చూసి షాక్ అయింది సామ్. మాటలు రావడం లేదని, అలా డ్యాన్స్ చూస్తూ ఉండిపోయానని చెప్పింది. ఇదంతా ఎప్పుడు అయిందీ అనుకుంటున్నారా? ఈ సన్నివేశం ఇప్పటిది కాదు. చాలా ఏళ్ల క్రితం జరిగిన ఈ మూమెంట్ కు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియో చూసిన నెటిజన్లు సామ్, సాయిపల్లవిని గుర్తుపట్టలేక పోతున్నట్లు కామెంట్లు పెడుతున్నారు. హీరోయిన్ గా కెరీర్ స్టార్ట్ చేసిన కొత్తలో సమంత.. ప్రముఖ డ్యాన్స్ రియాలిటీ షో ఢీకి చీఫ్ గెస్ట్ కు వెళ్లింది. ఆ సీజన్ లో సాయిపల్లవి కంటెస్టెంట్ గా పార్టిసిపేట్ చేసింది. ఆ సమయంలో సాయి పల్లవి డ్యాన్స్ చూసి.. ఫిదా అయింది సామ్. అద్భుతంగా డ్యాన్స్ చేశావంటూ చెప్పుకొచ్చింది. ఆమెకు సాయి పల్లవి థ్యాంక్స్ కూడా చెప్పింది. ఆ వీడియోనే ఇప్పుడే మళ్లీ ట్రెండ్ అవుతోంది. ఇక సాయి పల్లవి ప్రస్తుతం యువ సామ్రాట్ నాగ చైతన్యతో జతకట్టింది. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న తండేల్ మూవీలో నటిస్తోంది. పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సాయి పల్లవి.. అచ్చ పల్లెటూరి అమ్మాయిలా కనిపించనుంది. ఈ చిత్రం కోసం ఉత్తరాంధ్ర యాస కూడా నేర్చుకుంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ నిర్మిస్తున్న ఈ మూవీ.. దసరా పండుగకు థియేటర్లలోకి రానుంది.



నిధి అగర్వాల్ సాంప్రదాయ పల్లెటూరి వేషధారణలో అలరించింది



వామికా గబ్బి యొక్క ఆకర్షణీయమైన ఉనికిని తలచుకునేలా చేసింది

# దేవరకి వారం ముందు బాలయ్య..?






స్టార్ హీరోల సంక్రాంతి ఫైట్ ముగిసింది.. సమ్మర్ రేసులో ఏ సినిమా ఉంటుందో ఏ సినిమా వాయిదా పడుతుందో దాదాపు క్లారిటీ వచ్చింది. మే 9న కల్కి మొదటి భాగంతో ప్రభాస్ ఒక్కడే సమ్మర్ లో సత్తా చాటేందుకు వస్తున్నాడు. ఇక ఆగష్టు 15న పుష్ప రాజ్ ఆక్యుపై చేయగా ఆ నెల చివరన నాని సరిపోదా శనివారం అంటూ వస్తున్నాడు. సెప్టెంబర్ చివరి వారం నుంచి దసరా సీజన్ వరకు సినిమాల రిలీజ్ విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఆల్రెడీ సెప్టెంబర్ 27న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా రిలీజ్ లాక్ చేశారు మేకర్స్. పవన్ ఒక 20 రోజులు టైం ఇస్తే సినిమా ఫినిష్ చేసేలా షెడ్యూల్ వేసుకున్నాడు డైరెక్టర్ సుజిత్. సెప్టెంబర్ చివరన పవన్ రాక కన్ఫర్మ్ అవ్వగా అక్టోబర్ 10న దసరా రేసులో ఎన్.టి.ఆర్ దేవర రిలీజ్ లాక్ చేసుకున్నాడు. దేవర పార్ట్ 1 తో దసరాకి తన దమ్ము చూపించాలని ఫిక్స్ అయ్యాడు తారక్. అయితే అదే దసరాకి అక్కినేని హీరో నాగ చైతన్య తండేల్ గా రాబోతున్నాడు. అక్టోబర్ 11న తండేల్ రిలీజ్ ఉంటుందని ఫిల్మ్ నగర్ టాక్.

దసరా బరిలో నందమూరి బాలకృష్ణ సినిమా కూడా ఉంటుందని చెబుతున్నారు. %చీదీఖ% 109వ సినిమాగా కె.ఎస్ బాబీ డైరెక్షన్ లో వస్తున్న సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో క్లారిటీ రాలేదు కానీ అక్టోబర్ మొదటి వారం సరిగ్గా చెప్పాలంటే అక్టోబర్ 3న ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. బాక్సాఫీస్ దగ్గర బాబాయ్ అబ్బాయ్ ఫైట్ ఉంటుందని వార్తలు రాగా.. ఫైట్ ఉంటుంది కానీ రెండు సినిమాల మధ్య వారం గ్యాప్ ఉంటుందని అంటున్నారు. అక్టోబర్ మొదటి వారంలో బాలకృష్ణ సినిమా రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు. ఎలాగు వారం తర్వాత దేవర ఆగమనం ఉంటుంది. బాలయ్య సినిమా హిట్ టాక్ వస్తే వారం లో మాక్సిమం రికవర్ చేసేస్తారు. సో దేవర నుంచి పోటీ ఉంటుందని చెప్పలేం. ఇక ఎన్.టి.ఆర్ దేవర కచ్చితంగా అంచనాలను అందుకోవాల్సి ఉంటుంది. దసరా బరిలో వస్తున్న సినిమాల మధ్య ఆసక్తికరమైన ఫైట్ జరుగుతుంది. మరి దేవరకు వారం ముందు బాలయ్య.. దేవర వచ్చిన రోజు తర్వాత నాగ చైతన్య వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. మరి ఈ సినిమాల వల్ల దేవరకు ఎలాంటి ఎఫెక్ట్ పడుతుందో చూడాలి.